నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అర్జీలకు సత్వర పరిష్కారం చూపండి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

ప్రజావాణిలో వినతిపత్రాలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా

జగిత్యాల, ఫిబ్రవరి 19, (నమస్తే తెలంగాణ) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే వినతులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వాటికి సత్వర పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణికి మొత్తం 16 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని తెలిపారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 కేంద్రాల్లో 11,365 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. 435 పాఠశాలల్లో 5,602 మంది బాలురు, 5,763 మంది బాలికలు పరీక్ష రాయనున్నారని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు రాజేశ్వర్, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్డీవో సంపత్‌రావు, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

సైన్స్ విద్యార్థులకు ఉపయోగకరం

ఎమ్మెల్యేకు పుస్తకాన్ని అందజేస్తున్న స్వప్న

ఎమ్మెల్యేను కలిసిన సంక్షేమాధికారి

జగిత్యాల సంక్షేమాధికారి వాణిశ్రీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. రాయికల్ ఎంపీడీవో చిరంజీవి ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని కండ్లపెల్లిలో ఏర్పాటు చేయడానికి కృషి చేసినందుకు అంబేద్కర్ సంఘ నాయకులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ వీరాపూర్ నాయకుడు కిషన్ రావు బావ చొక్కా రావు అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

అయ్యప్ప స్వామి పునః ప్రతిష్ఠ

రాయికల్, ఫిబ్రవరి 19 : రాయికల్ అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప పునః ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు కృష్ణారావు, హిమవంతరావు, మున్సిపల్ చైర్మన్ హనుమాండ్లు ఉన్నారు.

జీవన్‌రెడ్డి అంకుల్.. చిల్లర రాజకీయాలు ఎందుకు?

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19 : 'జీవన్‌రెడ్డి అంకుల్ మీకు నాలుగున్నర దశాబ్దాలు గడిచినా రాజకీయ దాహం తీరలేదా?, చిల్లర రాజకీయాలు ఎందుకు?' అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని కమల నిలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జీవన్‌రెడ్డి అంకుల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి బీసీ బిడ్డను ఓడించారు. అయినా నిజామాబాద్ పార్లమెంట్ నుంచి ఎంపీగా మళ్లీ పోటీ చేసి మరో బీసీ బిడ్డకు అన్యాయం చేస్తారా?' అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయినా దాహం తీరక ఎంపీ అరవింద్‌పై తప్పుడు రాతలు రాస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలని సవాల్ విసిరారు. సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల కృష్ణహరి, జిల్లా కోశాధికారి సుంకట ధశరథ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ..

ధర్మపురి, ఫిబ్రవరి19: లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువైంది. స్వామివారికి పట్టెనామాలు, కోరమీ సాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

క్లబ్ ప్రతినిధులకు పురస్కారాలు

కోరుట్ల, ఫిబ్రవరి 19: కోరుట్ల కోటి నవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ ప్రతినిధులు బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ పురస్కారాలు అందుకున్నారు. సోమవారం లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రం కార్యక్రమంలో 2022 – 23 లాయనిస్టిక్ సంవత్సరానికి బెస్ట్ అధ్యక్షురాలిగా ఆడెపు కమలామధు, కార్యదర్శి రమ, కోశాధికారి వనపర్తి రమ్య–చంద్రమోహన్, బెస్ట్ జోన్ చైర్మన్‌గా వందనకు లయన్స్ క్లబ్ గవర్నర్ రాజరెడ్డి, నారాయణరెడ్డి పురస్కారాలను అందజేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

మల్లాపూర్, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వర స్వామి కొండపై వినాయక, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన సోమవారం అర్చకులు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓబులాపూర్‌కు చెందిన కృష్ణకుమారి–సుదర్శన్‌రెడ్డి విగ్రహాలను అందజేశారు. కమిటీ అధ్యక్షుడు గంగరాజం, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జగిత్యాల, ఫిబ్రవరి 19 : జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాక్సింగ్ ఎంపిక పోటీలు జగిత్యాలలో సోమవారం నిర్వహించారు. విశేష ప్రతిభ ప్రదర్శించిన వారిని ఈ నెల 21,22న సికింద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, శ్రీనివాస్, సాగర్ అరుణ్, నరేశ్, మహిపాల్ తెలిపారు. కోచ్‌లు వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌వీ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19 : శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ ఫలితాల్లో ఎన్ఎస్‌వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను చూపినట్లు కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్ తెలిపారు. మూడో సెమిస్టర్ బీఎస్సీ విభాగంలో లావని ప్రియ 9.28 జీపీఏ, బీకాంలో అనూష 9.15 జీపీఏ సాధించారన్నారు. మొదటి సెమిస్టర్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ప్రసన్న 9.12 జీపీఏతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ గోపి మునీందర్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్యశిబిరం

కథలాపూర్, ఫిబ్రవరి 19 : పెగ్గెర్లలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. రేకుర్తి కంటి దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో ప్రజలకు కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, పాల్గొన్నారు.

యూసుఫ్‌నగర్‌లో కల్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

నిరుపేద ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 19 : నిరుపేద ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి వరం లాంటిదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్‌నగర్, అయిలాపూర్, ధర్మారం, తిమ్మాయపల్లి, పైడిమడుగు, జోగన్‌పల్లి, మాదాపూర్, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట, వెంకటాపూర్, గుంలాపూర్, సంగెం, నాగులపేట గ్రామాల్లోని 43 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడబిడ్డలకు అండగా నిలిచి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసి వారింటికి పెద్దదిక్కయ్యాడన్నారు. కల్లూరులోని ఎండీ తన్వీర్ అనారోగ్యానికి గురి కాగా చికిత్స కోసం రూ.లక్ష ఎల్వోసి, చిన్నమెట్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ముస్తాక్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా బీఆర్ఎస్ బీమా రూ.2లక్షల చెక్కు కుటుంబ సభ్యులకు అందజేశారు. జోగన్‌పల్లిలో శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లును ప్రారంభించారు. ఎంపీపీ నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, నాయకులుపాల్గొన్నారు.

వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

కొడిమ్యాల: శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి , బోగ శ్రావణి

జగిత్యాల, ఫిబ్రవరి 19: ధైర్యసాహసాలకు, వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం గుర్రాజ్‌పల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక నాయకులు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి శివాజీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు.

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం మడేలేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో శివాజీ యువసేన నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్‌రెడ్డి, ఉమ, అంకార్ సుధాకర్, లింగంపేట శ్రీనివాస్, వీరబత్తిని రాజమల్లయ్య, ఠాకూర్ విద్యాసింగ్, విశ్వహిందూ పరిషత్ నాయకుడు అరుణ్‌కుమార్, పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. బస్టాండ్ వద్ద ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ , మాజీ సర్పంచ్ కృష్ణారావు పాల్గొన్నారు.

శివాజీ యూత్ , హిందువాహిని ఆధ్వర్యంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ సేవలను కొనియాడారు.

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 19: వెల్లుల్ల, చౌలమద్ది, రామలచ్చక్కపేట, చింతలపేట గ్రామాల్లో శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరిపారు. శివాజీ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 19: పెగడపల్లి మండలంలో శివాజి జయంతి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి19: జగిత్యాల రూరల్ మండలంలో శివాజీ సేన, యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి సోమవారం నిర్వహించారు. జగిత్యాల విండో చైర్మెన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, సందీప్ రావు, ఎంపీటీసీ భూమారెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 19 : జోగన్‌పల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, పిబ్రవరి 19 : మండలంలోని గోదూర్, ఇబ్రహీంపట్నం, వర్షకొండ, ఎర్రండి గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమ ప్రభాకర్, బండి గోపాల్, లింగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, ఎల్ల శ్రీనివాస్, మధు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మల్లాపూర్, ఫిబ్రవరి 19: మండల కేంద్రంతో పాటు, కొత్తదాంరాజ్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మేడిపల్లి, ఫిబ్రవరి 19 : మేడిపల్లి, భీమారం మండలాల్లో శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి పాల్గొన్నారు.

సారంగాపూర్, ఫిబ్రవరి19: బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో ధర్మజాగరణ, శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి విగ్రహం వద్ద పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కథలాపూర్, ఫిబ్రవరి 19 : మండలంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ భూమయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బాలు పాల్గొన్నారు.

రాయికల్, ఫిబ్రవరి 19 : సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని శివాజీ విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మైతాపూర్‌లో దుంపల రాజిరెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు.

మల్యాల, పిబ్రవరి 19 : ముత్యంపేట పరిధిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని కరీంనగర్‌లోని వన్ హాస్పిటల్ యజమాని డాక్టర్ మర్రి మహేశ్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. నాయకుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రైతుల రాస్తారోకో

జగిత్యాల, ఫిబ్రవరి 19, (నమస్తే తెలంగాణ): నిజామాబాద్–జగ్దల్‌పూర్ మధ్య ఉన్న 63వ జాతీయ రహదారికి సంబంధించి జగిత్యాల రూరల్ మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న భూసేకరణ విరమించుకోవాలని కోరుతూ రైతులు జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు కల్పించుకొని రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు ఆర్డీవో జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోను భూసేకరణ చేయవద్దని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు.

బోరుబావి పనులకు భూమిపూజ

కథలాపూర్, ఫిబ్రవరి 19 : సిరికొండ శివారులో దుర్గామాత దేవాలయం వద్ద బోరుబావి పనులకు ఎంపీటీసీ హైమావతి సోమవారం భూమిపూజ చేశారు. విండో డైరెక్టర్లు కిషన్‌రెడ్డి, దేవరాజం పాల్గొన్నారు.

ఘనంగా గంగామాత కల్యాణం

రాయికల్, ఫిబ్రవరి 19 : రాయికల్ పెద్ద చెరువు కట్టపై మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగామాత జాతర, పార్వతీ, పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, ఫిబ్రవరి19: కోనాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కోల శ్రీనివాస్ తండ్రి, సారంగాపూర్ ఎంపీపీ కోల జమున మామ కోల లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ సోమవారం పరామర్శించారు.

రేషన్‌బియ్యం పట్టివేత

రాయికల్, ఫిబ్రవరి 19 : రామాజీపేటలో ఓ పశువుల కొట్టంలో నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లై అధికారులు పట్టుకుని జగిత్యాల ఎంఎస్ఎల్ పాయింట్‌కు తరలించారు. ఇక్కడ సివిల్ సప్లై డీటీలు వరప్రసాద్, బూసరాజు శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ స్వామి ఉన్నారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 19: మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేసిన 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఎస్ఐ జాడి రామకృష్ణ పేర్కొన్నారు. ఎల్లాపూర్‌లో 15, ల్యాగలమర్రిలో 5, రాజారాంపల్లిలో 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు వివరించారు.

సింగిల్ విండో సీఈవోపై ఫిర్యాదు

కోరుట్ల, ఫిబ్రవరి 19: ఎఖీన్‌పూర్ విండో సీఈవో సోషల్ మీడియాలో హిందువుల వివాహ వేడుకలు, సంప్రదాయాలను హేళన చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని పట్టణ బీజేపీ నాయకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న అతడిపై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ కౌన్సిలర్ నరేశ్, నాయకులు ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొడిమ్యాల, ఫిబ్రవరి 19 : నాచుపల్లి శివారులో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర 65 ఏండ్లున్న వ్యక్తి గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. తెలుపు రంగు ధోతి ,రెండు చెప్పులు మృతదేహం వద్ద లభ్యమైనట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన అంబటి తిరుమలేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్లు చెప్పారు.

మందుబాబుల వీరంగం

ధర్మపురి,ఫిబ్రవరి19: రాజారం జడ్పీ పాఠశాల ఆవరణలో మందుబాబులు మద్యం సేవించి బాటిళ్లను అక్కడే వదిలి వెళ్లారు. సోమవారం పాఠశాలకు చేరుకున్న ఉపాధ్యాయులు గమనించి రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు కొంత కాలంగా మద్యం సేవిస్తూ బాటిళ్లు, పాఠశాల తలుపులు, కిటికీలు, టాయ్‌లెట్స్ పైపులు, ఆవరణలో చెట్లను ధ్వంసం చేస్తున్నారని ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులపై చర్యలు తీసుకొని, పాఠశాల ఆస్తులను కాపాడాలని హెచ్ఎం వెంకటరమణ కోరారు.

ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదు

మల్యాల, పిబ్రవరి 19 : లంబాడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పనులకు గాను గ్రామకార్యదర్శి శౌర్య రూ.15 వేలు, ఎంపీపీ వాసవి రూ. 50 వేలు లంచం ఇస్తేనే బిల్లులు చెలిస్తామంటూ డిమాండ్ చేస్తున్నారని కాంట్రాక్టర్ హరినాథ్ ఎంపీడీవో స్వప్నకు సోమవారం ఫిర్యాదు చేశారు. లంబాడిపల్లి కార్యదర్శి శౌర్య సైతం విధుల్లో ఉన్న తనను సదరు కాంట్రాక్టర్ చంపేస్తానని బెదిరించాడని, ప్రాణ హాని ఉందని మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండలంలో ఒకే రోజు పరస్పరం ఫిర్యాదు చేయడం కొసమెరుపు.

సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ఫిబ్రవరి 19: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్‌డ్ శానిటేషన్ ఎకో సిస్టం) పథకాన్ని వ్యర్థాల తొలగింపు ఆపరేటర్లు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతి సూచించారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆపరేటర్‌లకు నమస్తే పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఫోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు నిర్వహించే కార్యక్రమంలో పేర్లు నమోదు చేసుకున్న ఆపరేటర్లకు ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్, పీపీఈ కిట్లు పొందే సౌలభ్యం కలుగుతుందన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

సారంగాపూర్, ఫిబ్రవరి19: బీర్‌పూర్ మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు మార్చి 2వరకు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ సామ్రాట్ తెలిపారు. ఇక్కడ ఎంపీపీ రమేశ్, వైస్ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జడ్పీటీసీ పద్మ–రమేశ్, ఆలయ చైర్మన్ సామ్రాట్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, అర్చకులు సంతోష్ కుమార్, మధుకుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మానసలో అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు

జగిత్యాల, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించిన అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ముగిసింది. ఇందులో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన 500 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్, అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు , డైరెక్టర్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు పాల్గొన్నారు.

రాజన్న ఆలయానికి రూ.3.24 లక్షల ఆదాయం

పెగడపల్లి, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని వివిధ దుకాణాల నిర్వహణకు గాను నిర్వహించిన వేలం ద్వారా రూ.3.24 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కొబ్బరి కాయలు, బెల్లం విక్రయానికి రూ.1.66 లక్షలు, లడ్డూ, పులిహోర విక్రయానికి రూ.1.14 లక్షలు, కంకణాల విక్రయానికి రూ.31,116, కొబ్బరి ముక్కల సేకరణకు రూ.11,116 ఆదాయం సమకూరినట్లు వివరించారు.

పెగడపల్లిలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం

పెగడపల్లి, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం సమీపంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద సోమవారం వన దేవతల ఉత్సవాలు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

పెగడపల్లి, ఫిబ్రవరి 19: లింగాపూర్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మో త్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 20 నుంచి 24 వ వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వ హించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రధా న అర్చకులు కుర్మాచలం నరేశ్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

పైవేటు పాఠశాలలు సేవా దృక్పథంతో పనిచేయాలి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19 : ప్రైవేటు పాఠశాలలు సేవా దృక్పథంతో పనిచేయాలని పట్టభద్రుల ఎమ్